రెండు మాసాలు గడువు..

పేదల సమస్యలు పరిష్కరించాలి !

లేకుంటే ఛలో అసెంబ్లీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ హెచ్చరిక

-వార్త మెయిన్‌లో

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

మంగళవారం 28, జనవరి 2025 8 పేజీలు

ఇంటిస్థలాలు, సాగుభూమి ఇవ్వాలి

కలెక్టరేట్ ముట్టడిలో సీపీఐ వైఎస్ఆర్‌జిల్లా కార్యదర్శి గాలిచంద్ర

విశాలాంధ్ర- కడప కలెక్టరేట్ : జిల్లాలోని బడుగు బలహీన వర్గాలకు, నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, ఇళ్ల నిర్మాణాలు, రైతులకు సాగు భూములు ఇచ్చే వరకు సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్‌ను ముట్టడించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర మాట్లాడుతూ అర్హులైన పేదలకు పట్టణాలలో 2 సెంట్లు గ్రామాల్లో 3 సెంట్లు ఇంటిస్థలం ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు రెండు ఎకరాల సాగు భూమి మంజూరు చేసి టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు స్వాధీనం చేయాలని డిమాండ్ చేశారు. దశాబ్ద కాలంగా నివాసం ఉంటున్న పోరుమామిళ్ల మండలం తిరుపతిరెడ్డి కాలనీ బద్వేల్ మండలంలోని భగత్‌సింగ్ నగర్, సికొత్తపల్లె, సీఆర్ నగర్, భాకరాపేట సీపీఐ కాలనీ, గోపవరం మండలంలోని పిపికుంట కాలనీ వాసులకు పట్టాలు ఇచ్చి పక్కా గృహాలు మంజూరు చేయాలన్నారు. గతంలో జడ్‌హెచ్‌డీసీ సొసైటీల ద్వారా దళితులకు ఇచ్చిన భూములపై హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. డీకేటీ మాఫియాను అరికట్టి ఫ్రీహోల్డ్‌లో జరిగిన అక్రమాలపై ల్యాండ్ సీలింగ్ యాక్టు ఉల్లంఘించి జిల్లాలో వందల ఎకరాల్లో వెలుస్తున్న ఎస్టేట్లపై విచారించి అక్రమాలపై చర్యలు తీసు కోవాలని డిమాండ్‌చేశారు. కడప కలెక్టరేట్ ఎదురుగా ద్వారకానగర్‌లో భూ ఆక్రమాలు జరుగుతుంటే అధికారులు చోద్యం చూస్తున్నారా అని ఆయన ప్రశ్నించారు. పేదల భూమి సాధన కోసం ఉంటే భూమి తల్లి ఒడిలో ఉంటాం కాదంటే జైళ్లకు వెళ్లేందుకు కూడా వెనకాడబోమని ఆయన హెచ్చరించారు. జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరు ఇళ్ల స్థలాలకు, సాగు భూమికి సీపీఐ ఆధ్వర్యంలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన

-2లో

సిపిఐ మొదటి పోరాటానికి విజయం

ఇంటి స్థలాలపై మార్గదర్శకాలు విడుదల

కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలు పట్టణ ప్రాంతాలలో 2, సెంట్ల ఇండ్ల స్థలం, గ్రామీణ ప్రాంలో 3 సెంట్లు ఇండ్ల స్థలాల కోసం మంజూరు చేయాలని, ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు చెల్లించాలని సిపిఐ చేపట్టిన పోరాటానికి దశల వారి పోరాటానికి ప్రభుత్వం స్పందించి అందరికీ ఇండ్లు అనే పథకం కింద ఇంటి స్థలాలు కేటాయించేందుకు విధి విధానాలు నిర్ణయిస్తూ జిఓ ఎమ్ఎస్ 23ను సోమవారం రెవెన్యూ భూమి ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియా విడుదల చేయటం కూటమి ప్రభుత్వంలో సాధించిన

-2లో

ప్రారంభానికి ముస్తాబైన జెడ్పీ ఉన్నత పాఠశాల

న్యూక్యాంపస్

రేపు కలెక్టరు చెరుకూరు శ్రీధర్ పులివెందుల రాక

వార్త-5లో

ఎలక్ట్రికల్ వర్కర్ల సమస్యల పరిష్కారానికి చర్యలు

మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

వార్త-8లో

పెండింగ్ ప్రాజెక్టులు వెంటనే పూర్తి చేయాలి

రాయలసీమ ప్రాజెక్టులపై దృష్టి పెట్టాలి

గండికోట పరిశీలించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

వార్త-8లో

ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలి

కలెక్టర్ శ్రీధర్ చామకూరి

విశాలాంధ్ర-రాయచోటి: ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం- పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీదారులకు జిల్లా కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మధుసూదన రావు, రాయచోటి ఆర్డిఓ శ్రీనివాస్, ఎస్ డి సి రమాదేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. కల్లుగీత కులాల మద్యం షాపులకు గెజిట్ నోటిఫికేషన్ జారీ రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు జిల్లాకు కేటాయించబడిన కల్లుగీత కులాలకు చెందిన మద్యం షాపులకు నేడు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్ నందు మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నోటిఫికేషన్ జారీ చేసిన అనంతరం పాత్రికేయులతో కలెక్టర్ మాట్లాడుతూ కల్లుగీత కులాలకు సంబంధించి మన జిల్లాకు 11 మద్యం షాపులు కేటాయించడం జరిగింది. అర్హులైన

-5లో

ధైర్యం ఉంటే రాజీనామా చేసి మళ్లీ పోటీ చేయాలి

ఎమ్మెల్యే ఆదికి ఎమ్మెల్సీ పి.ఆర్ సవాల్

వార్త-4లో

కస్తూరిబా గాంధీ బాలికలకు ద్వితీయ బహుమతి

విశాలాంధ్ర-సుండుపల్లె: మండల కేంద్రానికి సమీపంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థినిలకు 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా సుండుపల్లి కస్తూరిబా గాంధీ బాలికలు ప్రత్యేక గీతాలకు నృత్యాలను ప్రదర్శించారు. ఇందులో భాగంగా జిల్లాస్థాయిలో ద్వితీయ బహుమతిని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి చేతుల మీదుగా బహుమతిని ప్రచారం చేశారు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు రోహిణి కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

మేకల దర్బార్ బాష ఉత్తమ సేవా పురస్కారం

విశాలాంధ్ర-సుండుపల్లె: 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ రాయలసీమ అధ్యక్షుడు మేకల దర్బార్ బాష కలెక్టర్ చామకూరి శ్రీధర్,ఎస్పి విద్యా సాగర్ నాయుడు చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు.

విద్యార్థుల ఉత్తమ ఉత్తీర్ణతకు స్టడీ మెటీరియలే సరైన మార్గం

విశాలాంధ్ర-పులివెందుల: పదో తరగతి విద్యార్థుల ఉత్తమ ఉత్తీర్ణత కు స్టడీ మెటీరియలే సరైన మార్గమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. సింహాద్రిపురం మండలంలో మెటీరియల్ ను రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి అంగడి నాగేంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు విజయ్ భాస్కర్ రెడ్డి జిల్లా అకడమిక్ కన్వీనర్ విజయవర్ధన్ రెడ్డిల ఆధ్వర్యంలో పులివెందుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బి.టెక్ రవి (మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి) సోదరుడు మారెడ్డి మాధవరెడ్డి సౌజన్యంతో సింహాద్రిపురం మండలంలోని ఎనిమిది ఉన్నత పాఠశాలలలోని 300 మంది విద్యార్థులకు సింహాద్రిపురం మండల విద్యాశాఖాధికారులు 1,2 (ఓబులేసు ,ప్రభుదాస్, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు ఎస్టీయూ ఏపీ అకాడమిక్ కమిటీ వారు తయారుచేసిన స్టడీ మెటీరియల్ ఎంతో ఉపయోగకరంగా ఉందని, ఇందులో అన్ని సబ్జెక్టులకు సంబంధించి అకాడమిక్ స్టాండర్డ ప్రకారం తక్కువ సమయంలో ఎక్కువ మార్కులు అలాగే కనీస మార్కులు పొందేలా ముఖ్యమైన ప్రశ్నలు సమాధానాలతో రూపొందించడం జరిగిందన్నారు. ఏ బి సి డి గ్రేడ్ విద్యార్థులకు అందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రానున్న ఎస్ఎస్సి ఫలితాల్లో 100శాతం ఫలితాలు సాధించడానికి అందరం కృషి చేద్దామని తెలిపారు.ఈ కార్యక్రమం లో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందులు



విశాలాంధ్ర-రామాపురం.: మండలంలోని హసన పురం పంచాయతీ లోని పప్పిడి రెడ్డిగారిపల్లె గ్రామాలలో సోమవారం ఉచిత పశు వైద్యశిబిరం డాక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సీజన్లో గొర్రెలు మేకలు వ్యాధుల బారిన పడు తున్నాయని ఉద్దేశంతో గ్రామాలలో మేకలకు. గొర్రెలకు. నట్టాల నివారణ మందులను తాపు తున్నా మన్నారు. పశు యజమానులకు వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

యువగళం ఒక ప్రభంజనం: చమర్తి

విశాలాంధ్ర - రాజంపేట: నేటికీ యువ గళం పాదయాత్ర ప్రారంభమై రెండు సంవత్సరాలు పూర్త యిన సందర్భంగా రాజంపేట పార్లమెంట్ క్యాంప్ కార్యాలయం నందు ఈసందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ ఆధ్వర్యంలో భారీ కేక్ ఏర్పాటు జరిగింది. ఈకార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి సంబరాలు చేసుకు న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023 జనవరి 27న ప్రారంభమైన నారా లోకేష్ గారి చారిత్రాత్మక యువగళం పాదయాత్ర రాష్ట్ర రాజకీయాలలో విప్లవాత్మక మార్పుకు నాంది పలికిందని,226 రోజుల్లో 3,132 కిలోమీటర్ల మేర సాగిన ఈ యాత్ర 2,097 గ్రామాల్లో ప్రజలను నేరుగా కలిసిందని, యాత్రలో భాగంగా 70 బహిరంగ సభలు,155 ముఖాముఖి సమావేశాలు నిర్వహించడంతోపాటు ప్రజలు మరియు కార్యకర్తల సమస్యలను నేరుగా విన్నారని ఈ సందర్భంగా జగన్ మోహన్ రాజు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్, క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు, పట్టణ ప్రధాన కార్యదర్శి అబూబకర్ , ముస్లిం మైనారిటీ సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్కె కరీమ్, సిద్ధవటం మాజీ జడ్పిటిసి చలమయ్య యాదవ్, ఒంటిమిట్ట మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ నాయుడు, పట్టణ యువ నాయకులు తేజాల ఆనంద్, తెలుగు యువత అధికార ప్రతినిధి జగదాభి పాండురాజు, పార్లమెంట్ సోషల్ మీడియా కో- ఆర్డినేటర్ సూర్యనారాయణ టిడిపి మండల ఉపాధ్యక్షులు సతీష్ రాజు,రాజు, బండారు రెడ్డి శేఖర్ గౌడ్, టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు సాయి ప్రసాద్, తులసి నాగేంద్ర,ఎన్టీఆర్ కేశవ తదితరులు పాల్గొన్నారు.

పాత పట్టాలపైనే గృహాల మంజూరు చేయాలి

విశాలాంధ్ర-గాలివీడు : పాత పట్టాలపైనే గృహాలు మంజూరు చెయ్యాలని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం చేనేత అధ్యక్షులు ఓర్సు వీర భాస్కర్ కోరారు. మండల పరిధిలోని గోపనపల్లి గ్రామం చవడ గడ్డ పల్లె గ్రామస్తుల కోరిక మేరకు సోమవారం తాసిల్దార్ భాగ్యలత,ఆర్.ఐ బాలజీని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మాకు గతంలో 477/2ఏ3 సర్వే నెంబర్లు ఒక్కొక్కరికి మూడు సెంట్లు చొప్పున పట్టాలిచ్చారు.వాటి స్థానం లో కొంతమంది గృహాలు నిర్మించుకున్నామన్నారు. ఇంకొంతమంది జీవనోపాధి కోసం వలస వెళ్లగా, కొంతమంది పునాదులు నిర్మించుకున్నారని తెలిపా రు. ఇప్పుడున్న జాగాలోనే మళ్లీ గృహాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆమెకు విజ్ఞప్తి చేశారు. గోపనపల్లి కస్బాకు చెందిన ఖాజాపీర్ అనే వ్యక్తి పదేపదే బీఫామ్ పట్టాలు ఉన్న వారిపై దుర్భాషలాడుతూ తనదే అస్థలం అంటూ దౌర్జన్యం చేస్తున్నాడని గ్రామస్తులు అర్జీలో పేర్కొన్నారు. స్పందించిన తాసిల్దార్ తమకు తప్పకుండా న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ వడ్డెర విద్యావంతులు వేదిక ప్రధాన కార్యదర్శి మారుతి శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు చల్ల రెడ్డయ్య, మండల అధ్యక్షులు డి. శీను, దేవపట్ల రెడ్డప్ప, రామచంద్ర, రామాంజులు, శ్రీనాథ్,గణేష్, వెంకటయ్య, కృష్ణ, నరసింహులు, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశం

విశాలాంధ్ర -బద్వేలు : బద్వేల్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని బద్వేల్ గోపవరం సిద్ధవటం మరియు అట్లూరు మండలాల్లోని మండల వ్యవసాయ అధికారులు రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులతో సోమవారంసమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ పంట నమోదు, ఈకేవైసి, పీఎం కిసాన్, ఎరువుల అందుబాటు, పంట కోత ప్రయోగాల నిర్వహణ, ప్రకృతి వ్యవసాయ విధానాలు,ప్రగతి, పాడి పంటలు మాస పత్రిక, విజయ గాథలు, భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకం, భూమిలో సేంద్రియ కర్బన శాతం పెంపు, పొలం పిలుస్తోంది, గ్యాప్ పొలంబడి - ఇన్ గ్యాప్ సర్టిఫికేషన్,రికార్డ్స్ సక్రమ నిర్వహణ, సబ్సిడీపై డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. డిబిటీ కూడా పూర్తి చేస్తేనే తిరిగి ఎరువుల ఇండెంట్ పెట్టడానికి ఆస్కారం ఉంటుంది అని రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు కు సూచించడం జరిగింది. రైతులకు అందుబాటు లో ఉంటూ అన్ని రకాల సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు.

ఆశ్రమవాసులకు పండ్లు పంపిణీ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధి లోని శ్రీవీరనారాయణ స్వామి ఆశ్రమం లో సోమవారం ఆశ్రమ వాసులకు పండ్లు పంపిణీ చేశారు. శ్రీకృష్ణదేవ రాయల 554 వ జయంతిని పురస్కరించుకుని అంకాల మ్మ దేవస్థానం చైర్మన్ తిరు మల శెట్టి నాగేంద్రప్రసాద్, శ్రీ రంగనాథ ట్రస్ట్ చైర్మన్ అల్లం చిన్న రంగనాయకుల ఆధ్వర్యంలో ఈ కార్యక్ర మం చేపట్టారు. శ్రీకృష్ణదేవ రాయలు చూపిన మార్గం అందరికీ అనుసరణీయని ఆశ్రమ నిర్వాహకుడు రామ్మో హన్ అన్నారు. అంతకు ముందు ఉదయం పూలంగల సర్కిల్లోని శ్రీకృష్ణదేవ రాయ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

నీటి కొరత లేకుండా చర్యలు

విశాలాంధ్ర - ముద్దనూరు : రానున్న వేసవిలో ప్రజలకు నీటి కొరత లేకుండా ముందస్తుగా చర్యలు చేపట్టినట్లు ముద్దనూరు మేజర్ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లక్ష్మీ నరసింహులు తెలిపారు. సర్పంచ్ బోనం సరళ ఆధ్వర్యంలో సోమవారం జమ్మలమడుగు రహదారి సమీపంలో ఉన్న వనంలోని బోరుకు మరమ్మతులు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు తాగునీరు అందించేందుకు బోరులోని పైపులు శుభ్రం చేసినట్లు చెప్పారు. శుభ్రమైన నీటిని తరలించేందుకు కొత్త పైపులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ప్రజలు నీటిని వృధా చేయకుండా ఆదా చేయాలని కోరారు.

ఫ్లయాష్ కోసం ఘర్షణ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఇక్కడి రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రం ఫ్లయాష్ విషయంలో సోమవారం ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. యాష్పాండ్లోని పైపుల ద్వారా నీటితో కలిసి వచ్చే ఫ్లయాష్ కోసం రామమోహన్రెడ్డి, నారాయణరెడ్డి మధ్య ఘర్షణ జరిగినట్లు కలమల్ల ఎస్ఐ తిమోతి తెలిపారు. అందిన ఫిర్యాదు మేరకు ఇరువర్గాలపై కేసులు నమోదు చేసినట్లు ఆయన వివరించారు.

ఆలయ విలీనానికి ప్రతిపాదన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని తుమ్మలపల్లె గ్రామంలో నిర్మితమైన శ్రీకోదండరామాలయాన్ని దేవాదాయశాఖ పరిధిలోకి విలీనం చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. ఆ మేరకు దేవాదాయ శాఖ చట్టం 30/87 ప్రకారం ఏవైనా అభ్యంతరాలు ఉంటే నేటి నుండి పదిరోజుల వ్యవధిలో జిల్లా దేవాదాయ శాఖ అధికారికి లిఖిత పూర్వ కంగా తెలుపవచ్చునని దేవాదాయ శాఖ కడప డివిజన్ ఇన్స్పెక్టర్ సి.శివయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

... సాగుభూములు ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి) పిలుపు నిచ్చా రు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్.వెంకట శివ, ఎల్.నాగసుబ్బారెడ్డి, వి.వీరశేఖర్, ఎం.వి. సుబ్బారెడ్డి, పి.చంద్రశేఖర్, రామ య్య, సుబ్బరాయుడు, ఎన్.విజయలక్ష్మీ, జి.వేణు గోపాల్, సుబ్రమణ్యం, కేసీ బాదుల్లా, గంగా సురేష్, శ్రీరాములు, శంకర్నాయక్, జి.మద్దిలేటి, మస్తాన్, బాల ఓబయ్య, ఇమ్మానుయేల్, పి.వి. రమణ, శివరాం, షావలి, భాస్కర్, సుబ్బ రాయుడు, వెంకట రాముడు, మిడుతూరు ప్రసాద్, హృదయ నాథ్, నారాయణ, శరత్, భాగ్యలక్ష్మీ, హరి, మునెయ్య, నాగేంద్ర, వెంకటలక్ష్మీ, బ్రహ్మం, దస్తగిరి, శివశంకర్, తేజ, అరుణ్ చంద్ర, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు. అంతకు ముందు నగరంతో పాటు బద్వేల్, పులివెందుల, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, కమలాపురం నియోజకవర్గాల నుంచి తరలివచ్చిన సీపీఐ కార్యకర్తలు, కార్యకర్తలతో కలెక్టరేట్ ప్రాంతం మారుమ్రోగింది. పెద్ద ఎత్తున హాజరైన కార్యకర్తలతో మహావీర్ సర్కిల్ నుంచి రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో ఛలో కలెక్టర్ ర్యాలీ నిర్వహించారు.

సీపీఐ మొదటి పోరాటానికి విజయం

(మొటటి పేజీ తరువాయి) మొదటి విజయం అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. దీనిపై అధికార లు పూర్తిస్థాయిలో అర్హులను గుర్తించి, గత ప్రభుత్వంలో ఇండ్లు ఇంటి స్థలం మంజూరు అయి నిర్మించుకోని వారికి ప్రస్తుత పథకం లో అర్హులుగా చేర్చాలని కోరారు.

ప్రకటన

కడపజిల్లా యర్రగుంట్ల మండలం తుమ్మలపల్లి గ్రామములో వెలసిన శ్రీ కోదండరామాలయం దేవస్థానమును దేవదాయ చట్టం 30/87 ప్రకారం పబ్లికేషన్ మరియు రిజిస్ట్రేషన్ చేయుటకు ఏవైనా అభ్యంతరములు ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన 10 రోజులలోపల కడపజిల్లా దేవాదాయశాఖ అధికారి గారికి లిఖిత పూర్వకంగా తెలిజేయవలసినదిగా శ్రీ సి. శివయ్య, ఇన్స్పెక్టర్ దేవదాయశాఖ కడప డివిజన్ వారు ఒక ప్రకటనలో తెలియజేయడమైనది.

ముదుంపాడులో పశు ఆరోగ్య శిబిరాలు

విశాలాంధ్ర–సుండుపల్లె: పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండ లంలోని ముదుంపాడు పంచాయతీలో ముదుంపాడు కస్స, ముదుంపాడు క్రాస్ ,గ్రామాలలో సోమవారం పశు ఆరోగ్య శిబిరా లు ఏర్పాటు చేసి 424పశువులకు ప్రథమ చికిత్స ,13 గర్భకోశా సమస్య గల పశువులకు, 5 పశువులకు కృత్రిమ గర్భధారణ, 8 పశువులకు సూలు పరీక్ష, 51 పశువులకు 53 దూడలకు 999 గొర్రెలకు మేకలకు నట్టాలనివారణ మందులు, 434 గొర్రెలకు పారుడు వ్యాధికి వాక్సిన్ అందజేశారు. ఈ కార్యక్రమం లో డా కె. విజయ కుమార్ సహాయ సంచలకులు, డా రవి కుమార్ నారే రాయచోటి, సుండుపల్లి పశు సంవర్ధక శాఖ సిబ్బంది, గోపాల మిత్రలు పాల్గొన్నారు.

నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయండి

విశాలాంధ్ర– రామాపురం : రాత్రిపూట విద్యాబోధన ద్వారా నిరక్షరాస్యులను అక్ష రాస్యులుగా మార్చాలని ఎంపీడీవో జాషువా మహిళా సంఘాల వాలంటరీ టీచర్లకు సూచించారు. మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సోమవారం వీడియో ద్వారా మహిళా సంఘాల వాలంటీ టీచర్లకు విద్యాబోధనపై అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని 13 గ్రామపంచాయతీ పరిధిలోని 32 కేంద్రాలలో 320 మంది నిరక్షరాస్యులకు సంబంధించి రాత్రిపూట విద్యను నేర్పించా లని అన్నారు. ఈ విద్యా బోధన సోమవారం నుంచి మార్చి 31 వరకు నిరక్షరాస్యులుగా ఉన్న వారిని అక్షరాస్యులుగా మార్చాలని ఆయన చెప్పారు. మార్చి 31 తర్వాత వారికి పరీక్ష కూడా రాయిం చాలన్నారు. మహిళ వాలంటీర్ టీచర్లకు ఏమాత్రం ప్రభుత్వం నుంచి జీతభత్యాలు ఉండవని ఉచితంగా విద్యాబోధన అందించా లన్నారు. విద్య బోధించే వాలంటీర్లకు మెటీరియల్ కూడా పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆఫీస్, ఏవో చాంద్ బాషా, ఏపిఎం దేవసేన, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయండి

విశాలాంధ్ర –సుండుపల్లె: మం డల కేంద్రం లోని సీసీ రోడ్డు పనులను త్వరలో పూర్తి చేయాలని పిఆర్ జే ఈ పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామచంద్రనాయక్ సిసి రోడ్లను పరిశీలించారు. సోమవారం మండలంలోని పురావిధులు సాయన్నగారిపల్లె పురావిధులతోపాటు ఆరెమ్మ దేవాలయం విధులను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాలేపాటి శివరాం నాయుడు,తో కలిసి పరిశీలించారు,ఎంజిఎన్ఆర్జిఎస్ సిసి రోడ్డు పనులకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుటిందని త్వరితగతిన సీసీ రోడ్లను పూర్తి చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో మండల ఇంజనీరింగ్లు జయసూర్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మూఢ నమ్మకాలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక ఎస్వీఎస్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో సైంటిఫిక్ టెంపర్ మెంట్‌లో భాగంగా జీడి సారయ్య, పల్లవోలు రమణయ్యలతో విద్యార్థిని, విద్యార్థులకు రోజీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మూఢ నమ్మకాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా రోజీ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు చింతకుంట కుతుబుద్దీన్ మాట్లాడుతూ మనిషి మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే సమాజం లో ఎన్నో మార్పులు చేయొచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం.చంద్ర ఓబుల్ రెడ్డి, రిటైర్డ్ డీఈ అబిద్ హుస్సేన్, ఫిట్టర్ రఫీ, సొసైటీ సభ్యులు హుస్సేన్ సాహెబ్, జి.రవికుమార్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇది ప్రజాసంక్షేమం కోరే ప్రభుత్వం: ఎమ్మెల్సీ

విశాలాంధ్ర–పులివెందుల: కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షమం కోరే ప్రభుత్వమని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి కొనియాడారు. టిడిపి ప్రధా న కార్యాలయంలో సోమ వారం ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ – ప్రజావేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది ప్రజల ప్రభుత్వమని, అలాగే ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపా లించే ప్రభుత్వమ న్నారు. పాలనను ప్రజల ముంగి టికి తీసుకువచ్చిన మంచి ప్రభుత్వమన్నారు. ప్రజల కు ఏ సమస్యలు ఉన్నా నేరుగా వచ్చి చెప్పుకుని, పరిష్కరించుకునేలా ముఖ్యమంత్రి చంద్ర బాబు అన్ని నియోజకవర్గాల్లో గ్రీవెన్స్ ప్రజావేదిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టార న్నారు. ఈ క్రమంలో మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాల యంలో నిర్వహిం చిన గ్రీవెన్స్ – ప్రజా వేదిక కార్యక్రమంలో తాను పాల్గొన్నానని తెలిపారు. రాష్ట్రం నలుమూల నుంచి తరలివచ్చిన వివిధ వర్గాల ప్రజలతో మమేకమై, వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నా మన్నారు. వివిధ సమస్యలపై ప్రజలు ఇచ్చిన అర్జీల ను పరిశీలించి అక్కడికక్కడే పరిష్కరించాలని ఫోన్ లోనే సంబంధిత అధికారులను ఆదేశించామ న్నారు. ప్రతిక్షణం ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండాగా.. కూటమి ప్రభుత్వం ముం దడుగు వేస్తోందని రామ గోపాల్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే సీఎం చంద్రబాబు ప్రధాన లక్ష్యమని వెల్లడించారు.

సజ్జన్ బజ్జాంకకి పద్మశ్రీ అవార్డుపై హర్షం

విశాలాంధ్ర బద్వేలు : సెంచూరియన్ ప్లైవుడ్ నిర్మాణ దాత సర్జన్ జన్ సజ్జన్ బజ్జాంకకు దేశ అత్యున్నత పురస్కారాల లో ఒక్కటైనటు వంటి పద్మశ్రీ అవార్డు రావడం హర్షనీయ మని సెంచరీ పై అడ్మిన్ జిఎం రమేష్ రెడ్డి అన్నారు. స్థానిక సెంచరీ పరిశ్రమ కార్యాల యంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బద్వేలు నెల్లూరు ప్రధాన రహదారిలో ఏర్పా టైన సెంచరీ ప్లైవుడ్ లో పనిచేసే ఉద్యోగ స్తులు అందరూ ఈ విషయంపై ఆనందోత్సా హాలను వ్యక్తం చేశారు. తమ యజమాని మరెన్నో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిం చి మరెన్నో బిరుదులు అందుకోవాలని ఆకాంక్షించారు.

టీడీపీలోనే అసాంఘీక శక్తులు

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: ప్రొద్దు టూరులో అసాంఘీక కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారంతా తెలుగుదేశం పార్టీలో ఉన్నారని వైస్‌చైర్మెన్ బంగారు రెడ్డి పేర్కొన్నారు. స్థానిక వైసీపీ కార్యాల యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బంగారు రెడ్డి మాట్లాడు తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో రాచమల్లు ఆధ్వర్యంలో ప్రొద్దుటూరులో క్రికెట్ బెట్టింగ్, జూదం, మట్కా లాంటి అసాంఘీక కార్యకలాపాలు పెంచి పోషిస్తున్నారని తేదేపా నాయకులు ఈవి సుధాకర్ రెడ్డి, వంగనూరు మురళీధర్ రెడ్డిలు పేర్కొనడం హాస్యాస్పదం అన్నారు. ప్రొద్దుటూరులో హనీఫ్ అనే వ్యక్తి గంజాయి, మత్తు పదార్థాలు అమ్మారని మాట్లాడిన వ్యక్తి మురళీధర్ రెడ్డి పక్కర ఉన్నాడని ఫోటో ఆల్బం చూపించారు. గంజాయి, ఇతరత్రా వాటిని అమ్మేవారిని పక్కన పెట్టకొని నీతులు మాట్లాడటం తేదేపా వారికే చెల్లు అన్నారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ రమణ, కృష్ణారెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల పింఛన్‌ల పరిశీలన

విశాలాంధ్ర–కొండాపురం: నడవలేని స్థితిలో ఉన్న వారికి, మంచానికి పరిమితమైన వారికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నెలకు 15వేల రూపాయలు పింఛన్ అందజేస్తుంది. ఇందులో ఎక్కువ మంది అక్రమంగా పింఛన్ పొందుతున్నారని ప్రభుత్వంనకు సమాచారం అందడంతో అనుభవం గల డాక్టర్‌ల చేత పరిశీలన చేపట్టింది. ఇందులో భాగంగా కొండాపురం మండల వ్యాప్తంగా 33మంది నెలకు 15వేల రూపాయలు పింఛన్ పొందుతున్నట్లు మండల అభివృద్ధి అధికారి వెంకట నాగప్రసాద్ పేర్కొన్నారు. ప్రభుత్వం నియమించిన నాయక్, వెంకట భరత్‌ల డాక్టర్ బృందం సోమవారం మండలంలోని పింఛన్‌ల లబ్ధిదారులకు ఇళ్ల వద్దకు వెళ్లి పరిశీ లించారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు వారు పేర్కొన్నారు. వారితో పాటు కొండాపురం, తాళ్ల ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సాంబ శివారెడ్డి, రెహానా, పంచాయతీ కార్యదర్శి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లి – రాయచోటి, కడప – రేణిగుంట

రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలి: తులసిరెడ్డి

విశాలాంధ్ర–వేంపల్లి: .వేంపల్లి – రాయచోటి, కడప – రేణిగుంట రోడ్డును త్వరగా పూర్తి చేయాలి: మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ జిల్లా లోని రాయచోటి నుంచి కడప జిల్లాలో వేంపల్లి వరకు.54 కిలోమీటర్ల పొడవు. విస్తరణ – వెడల్పు క్రింద రు 440 కోట్లతో మంజూరైందన్నారు. హైదరాబాద్ కు చెందిన ఎస్ఆర్‌కె కన్స్ట్రక్షన్స్ సంస్థ టెండర్ దక్కించుకుందన్నారు. ఆ మేరకు 2022 మే 2 న ఒప్పందం కుదుర్చుకుందని తెలిపారు. ఒప్పందం ప్రకారం 2024 మే 1కి పనులు పూర్తి కావాల్సి ఉందని, ముందు వున్న రోడ్డును త్రవ్వేసారన్నారు. 22 శాతం పని అయిపోయింది.78 శాతం పని అలానే పెండింగ్‌లో ఉందన్నారు. వై కాపా నాయకుల కమీషన్ల కక్కుర్తితో పనులు ఆగిపోయాయని, ఈ లోపల కాంట్రాక్టర్ చనిపోయారు.పనులు పూర్తిగా నిలిచిపోయాయని తెలిపారు. 3 ఏళ్ల నుంచి ఈ రోడ్డు మీద ప్రయాణికులు, డ్రైవర్లు,వాహన దారులు నరకం చూస్తున్నారు.గంట ప్రయాణానికి గాను 2 గంటలు పడుతోంది.వాహనాలు, వళ్ళు గుల్ల అవుతున్నాయన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం చర్యలు చేపట్టి ఈ రోడ్డును పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ విజ్ఞప్తి చేస్తున్నట్లు తులసిరెడ్డి వెల్లడించారు. అలాగే కడప – రేణిగుంట రోడ్డు. 716 లో అంతర్భాగం. పొడవు 122 కిలోమీటర్లు.కేంద్ర ప్రభుత్వం 4 వరుసల గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హై వే గా రు 2254 కోట్లు మంజూరు చేసిందన్నారు. టెండర్లు కూడా అయిపోయాయి. విజయవాడకు చెందిన లక్ష్మీ ఇన్ఫ్రా సంస్థ 2023 అక్టోబర్లో టెండర్ దక్కించుకుందన్నారు. 15 నెలలైనా ఇంకా పనులు ప్రారంభం కాలేదన్నారు. ఈ రోడ్డు చాలా రద్దీగా ఉంటుంది.ప్రమాదాలు జరుగుతుంటాయి .త్వరగా పూర్తి చేయాల్సిన అవసరముందన్నారు. త్వరగా పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

తులసిరెడ్డిని కలిసిన మదన పల్లి కాంగ్రెస్ నాయకులు: మదన పల్లె కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు సింగం రామకృష్ణా రెడ్డి ,ఆయన అనుచరులు సోమవారం వేంపల్లి లో రాజ్య సభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.మదన పల్లి నియోజక వర్గం లో,అన్నమయ్య జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పురోగతికి తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. వైకాపా పార్టీ రోజు రోజుకూ బలహీన పడుతోందనీ,అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం పై ప్రజలకు భ్రమలు తొలగి పోయాయని, కాంగ్రెస్ బలపడేందుకు ఇది సరైన సమయమని తులసి రెడ్డి మదన పల్లి నాయకులకు చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, నాగరాజు పాల్గొన్నారు.

చిన్‌రెడ్డి శ్రద్ధాంజలి ఘటించిన తులసిరెడ్డి: వేంపల్లి మండలం, వెల్లంవారి పల్లె కు చెందిన కందుల చిన్రెడ్డి అనారోగ్యంతో స్వర్గస్తులు అయ్యారు.ఈ విషయం తెలిసిన కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు డాక్టర్ ఎన్ తులసి రెడ్డి, అమర్ నాథ్ రెడ్డి, నాగరాజు వెలమారిపల్లెకు వెళ్లి చిన్ రెడ్డి భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన పవిత్రాత్మ కు ప్రశాంతిని ప్రసాదించాలని భగవంతుని ప్రార్థించారు.చిన్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాప సానుభూతిని తెలియజేశారు.

నేటి యువతకు లోకేష్ యువగళం ఒక స్ఫూర్తి

విశాలాంధ్ర– పులివెందుల: నేటి యువతకు మంత్రి నారా లోకేష్ చేపట్టిన యువగళం ఒక స్ఫూర్తి అని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ గోపాల్‌రెడ్డి సతీమణి ఉమాదేవి కొనియాడారు. యువగళం రెండేళ్ల పూర్తయిన సందర్భంగా పులివెందుల పట్టణంలో ఎమ్మెల్సీ రామ గోపాల్‌రెడ్డి కార్యాలయంలో సోమవారం వార్షికో త్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమాదేవి మాట్లాడుతూ ఆటంకాలు ఎదురైనా, ఇబ్బం దులు సృష్టించినా, అడ్డుకోవాలని కుట్రలు పన్నినా... జనమే బలమై, బలగమై యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర జైత్రయాత్రగా నడిపించా రన్నారు. ఇదే స్ఫూర్తిగా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో తీసుకెళ్తారని ఆమె ఆశాభావం వ్యక్తంచేశారు.

ఎప్పటికప్పుడు కాలువలు, రోడ్లు శుభ్రం చేయాలి: కమిషనర్

విశాలాంధ్ర– కడప కార్పొరేషన్ : నగరంలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా. ఎప్పటికప్పుడు కాలువలు రోడ్లు శుభ్రంగా ఉంచేందుకు తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. సోమవారం మార్నింగ్ విజిట్‌లో భాగంగా నాలుగవ డివిజన్ బీడీ కాలనీ, గంజికుంట కాలనీ, కేఎం సి అన్నా క్యాంటీన్లను శానిటేషన్, ఇంజినీరింగ్ అధికా రులతో కలిసి పరిశీలించారు. సాయి నగర్ మరియు ఆర్కె నగర్ ప్రాంతాల్లో డ్రైనేజ్, రోడ్ల నిర్మాణం కోసం ప్రణాళికలను సిద్ధం చేయాల్సిందిగా అధికారులకు ఆదేశించారు. నీటి ప్రవాహం సజావుగా ఉండేందుకు డ్రైనేజీల లెవెల్స్ను సరిచూడాలని సూచించారు. చెత్తాచెదా రాలను తొలగించి ఓపెన్ డ్రైన్లను పరిశుభ్రంగా ఉంచే దుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్, అసిస్టెంట్ ఇంజనీర్ ప్రశాంత్, పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరం

విశాలాంధ్ర – జమ్మలమడుగు : లింగ నిర్ధారణ పరీక్షలు స్కానింగ్ సెంటర్లు చెయ్యడం నేరమని, కేవలం బిడ్డ ఎదుగుదలను మాత్రమే తెలుసుకోవాలని జిల్లా ఉప జిల్లా వైద్యాధికారి డాక్టర్. శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక శంకర్ నర్సింగ్ హోమ్ మరియు సిఎస్ఐ హాస్పిటల్ లను సందర్శించి రికార్డ్స్ ను పరిశీలిం చారు. డాక్టర్ శివప్రసాద్ రెడ్డి మాట్లాడు తూ లింగ నిర్ధారణ పరీక్షలు స్కానింగ్ సెంటర్స్ నందు చేయటం నేరమన్నారు. అలా చేసే స్కానింగ్ సెంటర్ కు రూ.50,000 జరిమానా విధిస్తామని తెలిపారు. అలాగే డాక్టర్ కు ఉన్న సర్టిఫికె ట్లను రద్దు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యశాఖ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, సీవో శ్రీనివాసులు పాల్గొన్నారు.

వండాడి గోశాలకు పశువుల తరలింపు

విశాలాంధ్ర -సుండుపల్లె: ఈనెల 21వ తేదీన అక్రమంగా తరలిస్తున్న ఎద్దులు, గేదెలను తన సిబ్బంది సహాయంతో ఎస్సై ముత్యాల శ్రీనివాసులు పట్టుకున్నారు. ఆరు రోజులపాటు మండల కేంద్రంలోని పాత పోలీస్ స్టేషన్ లోని పశువులను సోమవారం చిన్నమండెం మండలంలోని శ్రీ వినాయక వండాడి గోశాలకు పశువులు తరలించినట్లు తెలిపారు.

ధైర్యం ఉంటే రాజీనామా చేసి మళ్లీ పోటీ చేయాలి: ఎమ్మెల్సీ పి.ఆర్

విశాలాంధ్ర – జమ్మలమడుగు : ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ధైర్యం ఉంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్లీ పోటీ చేయాలని ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు. సోమవారం జమ్మలమడుగు పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతం మరిచి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ఇష్టమొచ్చినట్లు మాట్లాడడం సరైనది కాదన్నారు. దేవగుడి కుటుంబానికి రాజకీయ భిక్ష పెట్టింది వైయస్ కుటుంబమే నన్నారు. ఏడు నెలలు పూర్తికాక ముందే కూటమి ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయిందన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను 98 శాతం అమలు చేసిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. 2024 ఎన్నికలలో కూటమి అమలు చేయలేని హామీలను ప్రజలకు చెప్పి, అధికారంలోకి వచ్చాక వాటిని విస్మరించిందన్నారు. పార్టీలు మారే సంస్కృతి ఆదినారాయణ రెడ్డికి ఉందన్నారు. ఏడు నెలలు గడవకముందే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు వైయస్ జగన్మోహన్ రెడ్డికి మళ్లీ పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభావం లేదని ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డికి భావించినప్పుడు రాజీనామా చేసి మళ్లీ గెలవాలన్నారు. రాజకీయ విమర్శలు చేసే సమయంలో నోరు అదుపులో పెట్టుకుని విమర్శలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పొన్నపురెడ్డి గిరిధర్ రెడ్డి, చిన్న కొమ్మర్ల మోహన్ రెడ్డి,విశ్వేశ్వర్ రెడ్డి, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

భావన టౌన్షిప్ పతనం ప్రారంభమైంది

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అక్రమాల వెంచర్ భావన టౌన్షిప్ పతనం ప్రారంభమైందని, టౌన్షిప్ వెళ్లే ప్రధాన రహదారికి ప్రభుత్వం అడ్డుగోడ కట్టిందని, అక్రమాలకు పాల్పడి జాతీయ రహదారులను, ప్రభుత్వ స్థలాలను, స్మశానాలను, చెరువులను, వంకలను, ఇతరుల భూములను బలవంతంగా స్వాధీనం చేసుకున్న భావన టౌన్షిప్ పునాదులను పేకలించేంతవరకు ఈ పోరాటం ఆగదని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి తెలిపారు. సోమవారం చింతకొమ్మదిన్నె మూలవంక జాతీయ రహదారుల శాఖ ఈ ఈ పాత వంతెనకు అడ్డుగా కట్టిన గోడను తన ప్రతినిధి బృందం, అఖిలపక్ష నేతలతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ అప్పటి అధికార పార్టీల అండతో వారికి ఎదురులేకుండా ఉండటం వలన వారి అక్రమాలకు అంతే లేకుండా సాగిందని, ప్రస్తుత రోజుల్లో అది అలాగే కొనసాగితే ఆ రహదారి గుండా నడిచే వారికి ప్రమాదం పొంచి ఉందని ఆ వంతెన శిథిలావస్థకు చేరిందని కూటమి ప్రభుత్వ స్థానిక ఎమ్మెల్యే ప్రజల సంక్షేమం కోసం రహదారిని శాశ్వతంగా అడ్డుగోడ కట్టారన్నారు. ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న స్థానిక ఎమ్మెల్యే చైతన్య రెడ్డిని, పుత్త నరసింహారెడ్డిని అఖిలపక్ష నాయకుల తరపున ఆయన అభినందనలు తెలిపారు. కార్యక్ర మంలో టిడిపి నాయకులు హరిప్రసాద్ సిద్ద రామయ్య, మక్బుల్ భాషా, మడగలం ప్రసాద్, మునిరెడ్డి టిడిపి నాయకులు మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, గంధం మోహన్, జనతాదల్ ప్రతాప్ రెడ్డి, పాల్గొన్నారు.

ఆత్మహత్యల రహిత ఆంధ్రప్రదేశ్ కావాలి

విశాలాంధ్ర-పులివెందుల: ఆత్మహత్యల రహిత ఆంధ్రప్రదేశ్ కావాలని సామాజిక విశ్లేషకులు సదా ఓబుళరెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వ్యవసాయ రంగంలో ఎదరొడ్డి పోరాడుతున్న అన్నదాతకు ప్రభుత్వాలు అండగా ఉండాల్సిన అవశ్యకత ఉందన్నారు. వివిధ పంటల సాగు కోసం కొంత మంది రైతులు బోర్లు వేసి తీవ్రంగా నష్టపోయారని, వారిలో కొంత మంది ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. ఇటీవల కాలంలో వైఎస్సార్ జిల్లా పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలంలో అప్పుల బాధ తాళలేక ఓ కుటుంబం తనువు చాలించిన విషయాన్ని ఓబుళరెడ్డి గుర్తు చేశారు. కరువు కాటకాలకు ఆలవాలమైన రాయల సీమ రైతులు అన్ని రకాల పంటలు పండించగల సామర్థ్యం ఉందన్నారు. సాగునీరు ఉంటేచాలు వ్యవసాయంలో అన్నదాతలు గట్టెక్కుతార న్నారు. ఒక రాయలసీమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా కూడా ఎంతో మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా రాయలసీమ లో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలన్నారు. సాగునీరు 15 శాతం భూములకు రాయల సీమలో అందడంలేదని తెలిపారు. తరతరాలుగా రాయలసీమకు సాగునీరు విషయంలో అన్యాయం జరుగుతున్నా మన పాలకులు పట్టించుకోలేని ఆవేదన వ్యక్తంచేశారు. 2023 లో కేంద్ర ప్రభుత్వం వర మాల పథకంలో భాగంగా తిరుపతి నుంచి కల్వకుర్తి వరకు జాతీయ రహదారిని ప్రకటించిందని, అదే రహదారిపై సంగమేశ్వరం వద్ద తీగల వంతెన నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన్నారు. తీగలవంతెన బదులు సిద్దేశ్వరంబ్రిడ్జి కం బ్యారేజీని నిర్మిస్తే 60 టీఎంసీ లు నీరు నిల్వ చేసుకునే అవకాశం ఉందని ఆయన సూచనప్రాయంగా వెల్ల డించారు. ఈ విషయాన్నే రైతులు కూడా కోరుతున్నా రన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించి సిద్దేశ్వరం బ్రిడ్జి కం బ్యారేజీ ని నిర్మించాలని రైతులు కోరుతున్నారన్నారు.

జగనే మా బలం: రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: విజయసాయి రెడ్డి రాజీనామా చేయ డంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పతనం అయిందని, పార్టీ మనుగడ అసాధ్యం అంటున్న తెలుగు దేశం పార్టీ, జనసేన, బీజేపీ నాయకులు మాట్లాడటం హాస్యాస్పదం అని, ఒకరిద్దరు పార్టీని విడిపోయినంత మాత్రాన మిగిలిన వారందరికి జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వమే బలమైనదని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు ప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కూటమి నేతలు విజయసాయి రాజీనామాతో వైసీపీ పార్టీ మునిగిపోయిన నావ లాంటిదని మాట్లాడటం అలాగే వైఎస్ షర్మిలమ్మ కూడ విజయసాయి రెడ్డి రాజీనామాతో పార్టీ పోయిందని మాట్లాడటం వింతగా ఉందన్నారు. కేవలం ఒకరిద్దరు పార్టీని విడిపోయినంత మాత్రాన మిగిలిన వారందరికి జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వమే బలమైనదని అన్నారు. జగన్‌లో విశ్వసనీయత, పోరాట తత్వం ఎంతో ఉన్నదన్నారు. 2019లో తెలుగుదేశం పార్టీలో గెలిచిన వారు సైతం పార్టీని వీడి మా పార్టీలోను, బీజేపీలోనూ చేరిన సందర్భాలున్నా యన్నారు. జగన్‌మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉండగా 23మంది ఎమ్మెల్యేలు తేదేపాలో చేరినప్పటికి జంకని జగన్‌మోహన్ రెడ్డి తాటాకు చప్పుళ్లకు భయపడరని అన్నారు. తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందారని ప్రజలు అన్ని గమనిస్తున్నారని, జగన్ పాలనకు, చంద్రబాబు పాలనకు ప్రజలు బేరీజు వేసుకుంటు న్నారని అన్నారు. ఈ సమావేశంలో ప్రొద్దుటూరు మండల నాయకులు మార్తల చంద్ర ఓబుల్‌రెడ్డి, కౌన్సిలర్ ముని వంశీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రమణా పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర – ముద్దనూరు : ఓబుళాపురం గ్రామానికి చెందిన విశ్రాంత అధ్యాపకులు డాక్టర్ భూచుపల్లి పుల్లారెడ్డి, మాజీ సర్పంచ్ భూచుపల్లి గంగాధర్ రెడ్డి మనవడు నిహాల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సోమవారం ఓబుళాపురం గ్రామం ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులకు స్వీట్లు, విద్యా సామగ్రి పంపిణీ చేశారు. పుల్లారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానంలో నిలవాలన్నారు.

రికార్డుల నిర్వహణపై సంతృప్తి ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ చేసిన సీఈఓ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక మండల పరిషత్ కార్యాలయాన్ని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి (సీఈఓ) ఓబులమ్మ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆమె అధికారులతో సమావేశం నిర్వహించి వివిధ అంశాలపై చర్చించి సలహాలు, సూచనలు ఇచ్చారు. కార్యక్ర మంలో ఎంపీడీవో వెంకటరమణయ్య, ఈవోపీఆర్‌డీ రంతుల్లయ్య, ఏఈ త్రిమూర్తి రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-కడప రూరల్ : ఆర్టీసీలో పనిచేస్తున్న ఔట్సోర్సింగు ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం స్థానిక కడప ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ప్రజా రవాణా అధికారి గోపాల్ రెడ్డి కలిసి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా ఎ.పి.యస్.ఆర్.టి.సి. అవుట్సోర్సింగ్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు నాగ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ ఔట్సోర్సింగ్ కార్మికులకు యాజమాన్యం నిర్ణయించిన జీతాలు ప్రకారం కార్మికులకు కాంట్రాక్టర్లు ఇవ్వడం లేదు. ఇచ్చే వేతనాల్లో భారీ వ్యత్యాసాలు ఉన్నాయి. కాంట్రాక్టర్ ద్వారా సక్రమంగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, ఔట్సోర్సింగ్ కార్మికులకు కాంట్రాక్టర్ పెట్టే జీతాల బిల్లులతో సంబంధం లేకుండా ప్రతినెల 10వ తేదీలోపు జీతాలు ఆయా కాంట్రాక్టర్ ద్వారా కార్మికుడి బ్యాంకు ఖాతా నందు జమ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గంగాంజనేయులు, విజయ్, స్టీఫెన్ ఆంటోనీ, సునీల్ బాబు, చంద్ర, శివశంకర్, వీరాంజనేయులు,పాల్గొన్నారు.

ఆదర్శ పంచాయతీ అవార్డు అందుకున్న సర్పంచ్ అమీర్ బాషా

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని దిరసవంచ పంచాయతీ ఆదర్శ పంచాయతీగా కేంద్ర ప్రభుత్వం గుర్తించి జిల్లాలోనే బ్రహ్మంగారిమఠం మండలం దిరసవంచ పంచాయతీ ఎంపిక చేశారు. ఆ గ్రామ సర్పంచ్ రాళ్ల పాటి అమీర్ భాష కేంద్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ రాజీవ్ నిరంజన్ సింగ్, కేంద్ర పంచాయత్ రాజ్ సహాయ మంత్రులు ఎస్ పి సింగ్ భగేల్ చేతులు మీదుగా అవార్డు అందుకున్న అందుకున్నారు. వీరి వెంట నాగిశెట్టిపల్లె సర్పంచ్, వాకమల్ల అనంతరెడ్డి పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వంట గ్యాస్ లీకేజ్ తో ఇద్దరికీ తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని నేలటూరు గ్రామానికి చెందిన కుక్కల రామలక్ష్మి, సునీల్ కు మధ్యాహ్నం సమయంలో రామలక్ష్మి గ్యాస్ వంటపై గ్యాస్ లీక్ మంటలు రావడంతో రాములమ్మ, మంటలు తగులుకోవడంతో గమనించిన కుమారుడు సునీల్ కు తల్లినకి తగులుకున్న మంటలను ఆపేందుకు ప్రయత్నించడంతో కుమారుని కూడా గాయాలు కావడం సమాచారం అందుకున్న, బ్రహ్మంగారిమఠం ఎస్సై చంద్ర శేఖర్ తన సిబ్బందితో హుటా హుటా అక్కడికి చేరుకొని రెవెన్యూ సిబ్బందితో కలిసి గాయపడిన తల్లి కొడుకును చికిత్స మేరకు 108 వాహనం ద్వారా కడప రిమ్స్ కు తరలించారు. అక్కడనుండి మరో చికిత్స మేరకు ప్రైవేట్ హాస్పిటల్కు పోయినట్లుగా సమాచారం తెలిసింది.

..బాధ్యతగా పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి) అందరూ ఫిబ్రవరి 5 చివరి తేదీ సాయంత్రంలోగా 5.00 గంటల్లోగా రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి. ప్రభుత్వం నిర్దేశించిన మేరకు రూ. రెండు లక్షలు నాన్ రిఫండబల్ మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుం ది. మున్సిపాలిటీ ప్రాంతాలకు రూ.21,66,667లు, మండల ప్రాంతానికి రూ.18,33,334 కట్టాల్సి ఉందన్నారు. ఫిబ్రవరి 5 సాయంత్రంలోగా తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఫిబ్రవరి 6న పరిశీలన చేస్తారని, ఫిబ్రవరి 7వ తేదీ ఉదయం 10 గంటలకు షాపులకు డ్రా తీయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ జి.మధుసూద న్, సహాయ సూపరింటెండెంట్ వై.జోగేంద్ర, ఇన్స్పెక్టర్ యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభానికి ముస్తాబైన

జెడ్పీ ఉన్నత పాఠశాల న్యూక్యాంపస్

రేపు కలెక్టరు చెరుకూరు శ్రీధర్ పులివెందుల రాక

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురంలో నూతన నిర్మించిన జెడ్పీ ఉన్నత పాఠశాల న్యూక్యాంపస్ ప్రారంభానికి ముస్తాబైంది. 29వ తేదీన పులివెందుల ప్రాంతంలో కలెక్టరు చెరుకూరు శ్రీధర్ పర్యటించనున్న నేపథ్యంలో ప్రారంభించేందుకు అధికారులు సమాయాత్తమవుతున్నారు. ఈ పర్యటనా కార్యక్రమంలో భాగంగా ప్రధానంగా నిలిచిపోయిన పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించడం అలాగే ఇటీవలే పూర్తిచేసిన సింహాద్రిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల న్యూ క్యాంపస్‌ను లాంఛనంగా ప్రారంభించడానికి కలెక్టరు విచ్చేస్తున్నట్లు పులివెందుల అసెంబ్లీ టిడిపి ఇన్‌చార్జి తెలిపారు. ఆయన మాట్లాడుతూ అదే రోజు ఉదయం నుంచి క్రింద పేర్కొన్న పనులను పరిశీలించిన అనంతరం సాయంత్రం 4 గంటలకు సింహాద్రిపురం స్కూల్ చేరుకుంటారన్నారు. పులివెందుల నియోజకవర్గంలో సుమారు 70 శాతం పూర్తి అయ్యి నిలిచిపోయిన అత్యంత ప్రాధాన్యత కల్గిన పనుల వివరాలను ఆయన వెల్లడించారు. పులివెందుల పట్టణంలో భూగర్భ డ్రైనేజి పనులను 65 కోట్లతో చేపట్టి 44 కోట్లు ఖర్చుచేశారు ఇంకో 21 కోట్లు నిధులు విడుదలచేస్తేగాని అది ఉపయోగంలోకి రాదని కావున వెంటనే బ్యాలన్స్ వర్క్ చేపట్టేలా చర్యలు తీసుకోవాలి. అలాగే పులివెందుల పట్టణంలో భూగర్భ డ్రైనేజి వ్యవస్థను ఏర్పాటు చేసేటప్పుడు ఉన్న సిమెంట్ రోడ్స్ ను పగలకొట్టారు ప్రస్తుతం వాటిని నిర్మించడానికి సుమారు 20 కోట్లు మంజూరు చేయవలసి ఉంది. అదే విధంగా పులివెందుల పట్టణంలోని పాత బస్టాండునుండి రాణితోపు పార్క్ రోడ్ పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయి వీటినీ పూర్తిచేయడానికి 2 కోట్లు నిధులు అవసరం ఉంది. పులివెందుల పట్టణంలోని శ్రీరామ హల్ రోడ్డు నిర్మాణం అసంపూర్తిగా ఉంది ఈ రహాదారి నిర్మాణం పూర్తిచేయడానికి 2 కోట్లు నిధులు వెచ్చించాల్సి ఉంది. వేంపల్లి పంచాయతీ పరిధిలో అడ్డరోడ్ నుండీ గండి రోడ్డు వరకు రహాదారి నిర్మాణానికి 2 కోట్లు నిధులు అవసరం ఉంది. పులివెందుల మినీ సెక్రటేరియట్‌లో ఆడిటోరియం అసంపూర్తిగా ఉంది దీన్ని పూర్తిచేసి వినియోగంలోకి తేవడానికి 2 కోట్లు వెచ్చించాల్సి ఉంఇ. పులివెందుల నియోజకవర్గంలో ఎన్నో పనులు మధ్యలో నిలిచిపోయాయి. అయితే ఇవి ప్రజలకు అత్యంత అవసరమైనవి కావున మంజూరు అయ్యేలా చూడడం కోసం కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలనకు వస్తున్నట్లు తెలిసింది. కావున వీటికి సంబందించిన అధికారులు పూర్తి సమాచారంతో సిద్ధముగా ఉండాల్సిన అవసరం ఉంది. అలాగే తుఫాన్ వల్ల దెబ్బతిన్న బుడ్డ శనగ పైరును, తెగుళ్లతో నిలువునా ఎండిపోతున్న చీని చెట్లను సైతం కలెక్టరు పరిశీలించే అవకాశం ఉంది. వ్యవసాయ, ఉద్యాన పంటల జిల్లాస్థాయి అధికారులు సైతం కలెక్టర్ పర్యటనలో పాల్గొనాలని ఆయన కోరారు. ముఖ్యంగా సింహాద్రిపురంమండలంలో అసంపూర్తిగా వదిలేసిన ప్రభుత్వ పాఠశాలను మోడల్ స్కూల్ గా కూటమి ప్రభుత్వం సర్వాంగ సుందరంగా తీర్చిద్దిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన పులివెందుల నియోజకవర్గం, సింహాద్రిపురం మండలంలోని ప్రభుత్వ పాఠశాలను తెలుగుదేశం కూటమి ప్రభుత్వం వచ్చిన 7 నెలల్లోనే అత్యాధునిక సౌకర్యాలతో ఒక మోడల్ స్కూల్‌ను పూర్వ విద్యార్థులు, దాతల సౌజన్యంతో సర్వాంగసుందరంగా మోడల్ స్కూల్ ని రూపొందించడం జరిగిందని ఆయన వెల్లడించారు.

రాష్ట్ర రాజకీయ చిత్రపటాన్ని మార్చేసిన యువ నేత లోకేష్ : మంత్రి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గతంలో యువగలం పాదయాత్ర చేసి రాష్ట్ర రాజకీయ చిత్రపటాన్ని మార్చిన యువ నేతగా గొప్ప గుర్తింపు తెచ్చుకున్నారని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గతంలో యువగలం పాదయాత్ర చేసి ఈనెల 28వ తేదీ నాటికి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న శుభసంకల్పంగా సోమవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తమ క్యాంపు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 40 సంవత్సరాల చిన్న వయసులోనే పాదయాత్ర చేసి రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పిన నేతగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. సుదీర్ఘ యువగళం పాదయాత్రలో యువత, మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీల ఆకాంక్షలకు అనుగుణంగా యువనేత నారా లోకేష్ అనేక హామీలను ఇచ్చారు. ఆ హామీలన్నీ ఒక్కొక్కటి నెరవేర్చడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలన్నీ తప్పక అమలు చేయడం జరుగుతుందన్నారు. గతంలో ఎవరూ చేయని విధంగా ప్రతినెల 1వ తేదీనే ఉద్యోగస్తుల లాగా అవ్వ, తాతలకు పెన్షన్లు, వారి ఇంటి ముంగిటికే వెళ్లి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉద్యోగులకు ప్రతి నెల క్రమం తప్పకుండా జీతాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు.

దళిత జాతి ముద్దుబిడ్డ మందకృష్ణ మాదిగ

విశాలాంధ్ర -రాజంపేట: మాదిగల మహాత్ముడు దళిత జాతి ముద్దుబిడ్డ మందకృష్ణ మాదిగకి పద్మశ్రీ అవార్డు ఇవ్వడం అనేది దళితులందరికీ హర్షనియమని ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మందా రవి, చేమూరి వెంకటేష్ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని పాత బస్టాండ్ బైపాస్ రోడ్డులో ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందా క్రిష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు వచ్చినందుకు ఎమ్మార్పీఎస్ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అంతేకాకుండా ఆదివారం జరిగిన ఎం ఈ ఎఫ్ ఉమ్మడి జిల్లా అన్నమయ్యలో ఎంఈఓ కమిటీని రాజంపేట నియోజకవర్గం నియమించడం జరిగింది. కొండ రవికుమార్ కోడూరు నియోజకవర్గ అధ్యక్షులు, జయకుమార్ అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు కత్తి రమేష్, ఉపాధ్యక్షులు వినోద్ బాబు, అన్నమయ్య జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం నరసింహ, అన్నమయ్య జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ వారిని ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యం లో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి చేమూరు వెంకటేష్ మాట్లాడుతూ దళిత జాతికి దక్కిన గౌరవం మందకృష్ణ మాదిగ కేవలం మాదిగలకే కాకుండా ఇతర కులాలన్నీ విధాల వికలాంగులకు గుండె ఆపరేషన్లకు ఆరోగ్యశ్రీ పెన్షన్ల పెంపుకు కారణమయ్యాప్ప పేర్కొనడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు జై కుమార్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగస్తుడు డప్పు సంకన పెట్టుకొని రేపు నెల జరగబోవు ఫిబ్రవరి 7వ తేదీన లక్ష డబ్బులు వెయ్యి గొంతులు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏఈఈకి గా మస్తాన్ వల్లి

విశాలాంధ్ర-రామసముద్రం: విద్యుత్ శాఖ ఇన్చార్జి ఎఈఈగా మండలంలో విధులు నిర్వహిస్తున్న మస్తాన్ వల్లి పదోన్నతపై ఏఈఈగా సోమవారం పూర్తిస్థాయి బాధ్యతలు చేపట్టారు. మదనపల్లి డివిజన్ ఏడి హరికుమార్ ,మొలకలచెరువు డివిజన్ ఏడి గోపాల్ రెడ్డి, మదనపల్లి ఎఇ అజేయ్ బాబు విద్యుత్ శాఖ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన వ్యవసాయ విద్యుత్ సర్వీస్ కి అప్లై చేసు కున్న వారికి వెంటనే ట్రాన్స్ఫార్మర్లు పంపిణీ చేస్తామని తెలిపారు.

ఎడికి వారి పెండ్లిరోజు సందర్భంగా అన్నదానం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : దక్షిణ భారత అయోధ్యగా పేరు గాంచిన ఒంటిమిట్ట (ఎకశిలానగరము) శ్రీకొదండరామాలయం ప్రాంగణంలోని నిత్య అన్నదాన క్షేత్రము నందు శ్రీ శబరిమల అయ్యప్పస్వామి సేవా సదన్‌లో సోమవారం ఎడికి శ్రీకాంత్ సతీమణి లక్ష్మీదేవి దంపతుల మొట్టమొదటి పెండ్లి రోజు సందర్భంగా ఎడికి వారి ఆద్వర్యంలో భక్తిశ్రద్ధలతో వందలాది మందికి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టి పేదల ఆకలి తీర్చి మానవత్వం చాటుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు ఘనంగా ఆహ్వానించి ఆశీర్వదించి వారి పేరిట స్వామికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. 3 సంవత్సరాల పాటు అన్నదాన కార్యక్రమానికి నగదు చెల్లించి అర్హత పొందారు. ఎడికి రామచంద్రయ్య, సతీమణి అమ్మణ్ణమ్మ, తనయులు శ్రీకాంత్ సతీమణి లక్ష్మీదేవి, సురేష్, మనవడు అద్వైత కుమార్ తదితరులు భక్తిశ్రద్ధలతో పవిత్రమైన పుణ్యక్షేత్రాలను దర్శించుకున్నారు.

జపాన్‌లోని ఐజు విశ్వవిద్యాలయంలో ప్రతిష్టాత్మక ఇంటర్న్‌షిప్ కు మిట్స్ విద్యార్థులు

విశాలాంధ్ర-మదనపల్లె:మిట్స్ కళాశాలలో బి.టెక్ చివరి సంవత్సరం చదువుతున్న 7 మంది విద్యార్థుల బృందం జపాన్‌లోని ఐజు విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ ఇంటర్న్షిప్ ప్రోగ్రామ్స్‌కు ఎంపిక అయి ఇంటెర్న్షిప్‌కు వెళ్లినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువ రాజ్ అన్నారు. స్ట్రాటజీ ఆఫ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్, సెంటర్ ఫర్ ప్లానింగ్ అండ్ ప్రమోషన్, డైరెక్టర్ మరియు సీనియర్ అసోసియేట్ ప్రొఫెసర్ టాట్సుకి కవాగుచి మార్గదర్శకత్వంలో ప్రొఫెసర్ ఉదయకిరణ్ రాగే ఆద్వర్యం లో రెండు నెలల పాటు ఇంటర్న్‌షిప్ చేస్తునట్లు ఆయన అన్నారు. ఇందులో పల్లవి కొండూరు, మానస నెల్లూరి, ఆయేషా పెనుగొండ, సాయి గణేశ్వరి నల్లపూసల, బిందుశ్రీ గోపాలప్ప, ఇందు ఈశ్వర్ శివాని నాయుని, జస్వంత్ ముత్తినీడి లు ఈ ఇంటెర్న్షిప్ లో ఉన్నట్లు ఆయన అన్నారు. అత్యాధునిక సాంకేతికతలు, ప్రపంచ అభ్యాస వాతావరణాలకు వారు బహిర్గతం కావడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఇంటర్నేషనల్ రిలేషన్స్ సీనియర్ మేనేజర్ విజయలక్ష్మి ఉదయగిరి జపాన్ వెళ్లి ప్రొఫెసర్ టాట్సుకి కవాగుచి ను సత్కరించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు. జపాన్ వెళ్లిన ఈ విద్యార్థులను యూ. విజయలక్ష్మి ని కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, అధ్యాపక బృందం తదితరులు అభినందనలు తెలియజేసారు.

పీవీకే ఫౌండేషన్ ఫౌండర్ మర్రిపాటి రమేష్‌కు డాక్టరేట్

విశాలాంధ్ర- మదనపల్లె : పీవీకే ఫౌండేషన్ ను ఏర్పాటు చేసి 20 ఏళ్లుగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఫౌండర్ మర్రిపాటి రమేష్ కు గౌరవ డాక్టరేట్ దక్కింది. సోషల్ సర్వీస్ విభాగంలో భారత్ వర్చువల్ యూనివర్సిటీ ఫర్ పీస్ అండ్ ఎడ్యుకేషన్ బెంగళూరు పివికె ఫౌండేషన్ సేవలను గుర్తించి ఫౌండర్ మర్రిపాటి రమేష్‌కు సోమవారం గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తనకు వచ్చిన గౌరవ డాక్టరేట్‌ను నా తండ్రి స్వర్గీయ మర్రిపాటి వెంకటరమణకు అంకితమిస్తున్నానన్నారు. ఈ ప్రయాణంలో సహకరించిన హైదరాబాదుకు చెందిన ఇన్కమ్ ట్యాక్స్ అధికారి యాదగిరికి, కుటుంబ సభ్యులకు, గురువులకు, యూనివర్సిటీ వారికి, పినాక సొసైటీ సభ్యులకు, ప్రగతి సంస్థ తిరుపతి వారికి, పోర్డ్ సంస్థ మదనపల్లె వారికి, మాస్ సంస్థ పలమనేరు వారికి, వివేకానంద పురపాలక ఉన్నత పాఠశాల సిబ్బందికి, పూర్వ విద్యార్థులకు, అమిలేపల్లి గ్రామ ప్రజలకు, మదనపల్లె పట్టణ ప్రజలకు, కురుబ కుల బాంధవవులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఉత్తమ తహసిల్దార్‌కు అభినందనల వెల్లువ

విశాలాంధ్ర-రామసముద్రం : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని 26 ఆదివారం అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలో కలెక్టర్ చామకూరి శ్రీధర్ చేతుల మీదుగా ఉత్తమ తహసిల్దార్‌గా నిర్మలాదేవి అవార్డును పొందారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో నిర్మలాదేవిని డిప్యూటీ తాసిల్దార్ నారాయణరెడ్డి మండల సర్వేయర్ నాగరాజలతో కలిసి సిబ్బంది ఘనంగా సత్కరించారు. జిల్లాలో రామసముద్రం తహసిల్దార్‌కు ఉత్తమ అవార్డు రావడం సంతోషించదగ్గ విషయమని పేర్కొన్నారు. పలువురు ప్రజాప్రతినిధులు ఆమెకు అభినందనలు తెలిపారు కార్యక్రమంలోఆర్ఐ వసీం సీనియర్ అసిస్టెంట్ రెడ్డప్పవీఆర్వోలు రెహమాన్ జగదీష్ రఘు రామచంద్ర తదితరులు పాల్గొన్నారు

విపత్తులు ఎదుర్కొనే నాయకులుగా ఎదగాలి

విశాలాంధ్ర- మదనపల్లె :విపత్తులను ఎదుర్కొనే నాయకులుగా ఎదగాలని స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి అన్నారు. అన్నమయ్య జిల్లాలోని కబ్ మాస్టర్లకు, ఫ్లాక్ లీడర్లకు మదనపల్లి జీఆర్టీ హైస్కూల్ లో ఈ నెల 21 నుంచి నిర్వహించిన బేసిక్ శిక్షణా కార్యక్రమం సోమవారం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ ఏడు రోజుల పాటు జరిగిన శిక్షణా కార్యక్రమంలో రాష్ట్రస్థాయి అధికారులు పాల్గొని పకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఏ విధంగా జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారన్నారు. నైతిక విలువలు, మానవతా విలువలు, దేశభక్తి, నాయకత్వ లక్షణాలు, సేవా భావం వంటి అంశాలను పెంపొందించుకోవాలని వివరించారు. శిక్షణా కాలంలో నేర్చుకున్నవాటిని దైనందిన జీవితంలో అమలుపరిచి పలు సేవాకార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పలువురికి మార్గదర్శకంగా, స్పూర్తి దాయకంగా ఉండాలని, ఏ విపత్తు వచ్చినా ధైర్యంగా అడుగు ముందుకేసి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్, ఏఎల్ టి ఉమాపతి, కబ్ మాస్టర్స్ ఇమాంసాబ్, రామకృష్ణ, ఫ్లాక్ లీడర్ సుధారాణి, జ్ఞానోదయ హైస్కూల్ కరస్పాండెంట్ కామకోటి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

వేల గొంతులు లక్షల డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర-పీలేరు : ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల కార్యవర్గ సమావేశం సోమవారం పీలేరులోని టిటిడి కళ్యాణ మండపంలో ఎం.ఎస్.పి పిలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. ఎంఎస్‌పి జాతీయ నాయకులు సొట్ట నరేంద్రబాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుడ్డు రామకృష్ణ మాదిగ సంయుక్తంగా మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం గత 30 సంవత్సరాలుగా మహాజన నేత మంద మందకృష్ణ మాదిగ గారు పోరాటం చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే హైదరాబాద్ కేంద్రంగా ఫిబ్రవరి 7న జరిగే వేల గొంతులు, లక్షల డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఉమ్మడి చిత్తూరు జిల్లాల నుంచి విద్యార్థులు యువకులు నిరుద్యోగులు, ఉద్యోగస్తులు చెంకన డప్పు వేసుకొని హైదరాబాద్ కేంద్రానికి రావాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా నుండి భారీ ఎత్తున ఫిబ్రవరి 7న కార్యక్రమానికి తరలించడానికి ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని 14 నియోజకవర్గాల 66 మండలాలకు సంబంధించిన పని విభజనలో భాగంగా బాధ్యులను నియమించారు.ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సూరిపాక వాసుదేవరావు మాదిగ, జిల్లా నాయకులు చిన్న గోపి మాదిగ, తిరుపతి జిల్లా అధ్యక్షులు వేలూరు రాజేంద్ర మాదిగ, చిత్తూరు జిల్లా ఎం ఎస్ పి సీనియర్ నాయకులు నరసింహులు మాదిగ, నాయకులు వావిళ్ళ శివయ్య మాదిగ, చిత్తూరు జిల్లా అధికార ప్రతినిధి సంగీతం అనిల్ మాదిగ,జిల్లా ప్రధాన కార్యదర్శి హిమాచలపతి, జిల్లా సీనియర్ నాయకులు ముట్టుకూరు గోపాల్ మాదిగ, తలారి రఘురాం మాదిగ, సోమల మొగిలి,తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిపట్టు రాఘవయ్య మాదిగ నాయకులు నరేష్ వడ్డెర, చంద్రగిరి నియోజవర్గం సీనియర్ నాయకులు పల్లిపాగు నాగరాజు, కత్తి ఓబులేసు, మఠం నాగప్ప, జీడి నెల్లూరు రాజేష్, రొంపిచర్ల ఎం.ఎస్.పి నాయకులు జల్లు గిరిబాబు ,ఓబులేష్,అన్నమయ్య జిల్లా సీనియర్ నాయకులు నాగేశ్వరరావు, ముస్తూరు విశ్వనాథ,దండు రమణ,గంటపార నాగరాజ,పీలేరు నియోజకవర్గం ఎంఆర్పిఎస్ కో ఇన్చార్జ్ అమరాల వెంకటరమణ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు పీలేరు చరణ్ కుమార్, రెడ్డి కుమార్, నరసింహ,కలికిరి గురు ప్రసాద్, వాల్మీకిపురం గంత బాలకృష్ణ, కె.వి పల్లి రాము, గంగాధర తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణ నిర్ణయం ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర- మదనపల్లె : ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో కూటమి ప్రభుత్వంపై ప్రజా తిరుగుబాటు తప్పదని బీఎస్పీ ఆధ్వర్యంలో మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించిన మహాధర్నాలో పలు పార్టీల నాయకులు హెచ్చరించారు. బీఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతం కుమార్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ మహా ధర్నా చేపట్టారు. ఈ మహాధర్నాకు వైకాపా నియోజకవర్గం ఇంఛార్జి ఎస్.నిస్సార్ అహ్మద్, మునిసిపల్ చైర్ పర్సన్ వి.మానూజా రెడ్డి, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మన్ ఎస్.ఎ కరీముల్లా, మదనపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్, సిపిఐ నాయకులు మురళి, కృష్ణప్ప, తిరుమల, దేవా, వైకాపా కౌన్సిలర్లు సుగుణ ఆంజనేయులు,పాల్ చంద్రశేఖర్, నగ్రీ బాబాయ్, కో -ఆప్షన్ సభ్యురాలు శారదా రెడ్డి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదనపల్లి, తంబళ్లపల్లి, పీలేరు, పుంగనూరు నియోజకవర్గాలకు తలమానికమైన మదనపల్లి సర్వజన బోధనాసపత్రిని ప్రైవేటు పరం చేసేందుకు కూటమి ప్రభుత్వం పన్నాగం పన్నుతోందన్నారు. స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాత్రం ఆస్పత్రి ప్రైవేటుపరం కాదని చెబుతున్నప్పటికీ వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ నోరు మెదపక పోవడం దేనికి సంకేతమన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ బాషా, కూటమి నాయకులు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి, మెడికల్ కళాశాల విషయంలో మౌనం వీడి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ ఆసుపత్రిని కాపాడాలని, వైద్య కళాశాలను ప్రభుత్వమే నిర్వహిస్తూ పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు. లేనియెడల అన్ని పార్టీలతో కలిసి పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఎల్లమ్మ దేవతకు చండీయాగం పూజలు



విశాలాంధ్ర- కలికిరి: స్థానిక మండల కేంద్రంలో సోమవారం ఎల్లమ్మ దేవాలయ ధర్మకర్త రెడ్డి వారి అశోక్ కుమార్ రెడ్డి ఆయన సతీమణితో కలిసి సోమవారం ఎల్లమ్మ దేవతకు చండీయాగం పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక కళ్యాణ0 కోసం అనంతపురం శివకోటి మహాలక్ష్మి శ్రీ పీఠాధిపతి వ్యవస్థాపకులు శ్రీశ్రీ అప్ప స్వామి వారి శిష్య బృందం తో 26- 1- 20 25 వ తేదీ ఆదివారం సాయంత్రం నుండి 28- 1 - 20 25 వ తేదీ వరకు ఈ చండీ యాగం పూజలను నిర్వహించామని అన్నారు. శ్రీ శ్రీ ఎల్లమ్మ దేవతకు అభిషేకాలు, చండీయాగాలు ,కలశ స్థాపనతో ,గణపతి పూజలు, పూర్ణహుతి పూజలు ,నిర్వహించడం జరిగినదని అన్నారు.

పీలేరులో ఫ్లై ఓవర్ రోడ్డు పనులు సత్వరమే పూర్తి చేయాలి

కలెక్టర్ చమకూరి శ్రీధర్‌కు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టిఎల్ వెంకటేష్ విజ్ఞప్తి

విశాలాంధ్ర-పీలేరు : పట్టణంలో జరుగుతున్న ఫ్లై ఓవర్ రోడ్డు పనులు సత్వరమే పూర్తి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టిఎల్ వెంకటేష్ జిల్లా కలెక్టర్ చమకూరి శ్రీధర్‌కు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీలేరు ఎల్‌బీసీ రోడ్డు మిట్టపైన నుండి క్రాస్ రోడ్డు, చిత్తూరు రోడ్డు వరకు దుమ్ము ధూళితో అస్తవ్యస్తంగా తయారయింది. దీనికి తోడు వాహనాలు వెళుతున్నప్పుడు దుమ్ము, ధూళి విపరీతంగా వస్తుండడంతో రోడ్డు వెంట ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పీలేరు రోడ్లు అధ్వానంగా ఉండటంతో వాహనాలు వెళుతున్నప్పుడు రాళ్లు వచ్చి పక్కన ఉన్న షాపుల మీద పడుతున్నాయని షాప్ యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేయించి వాహన రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు. ఈ విషయంపై స్పందించిన జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరగా పూర్తి చేసే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు శ్రీనివాసులు, నరసింహులు, జంగన్న తదితరులు పాల్గొన్నారు.

బహుజన బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్, ఎలక్ట్రీషియన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రిషన్ డే

విశాలాంధ్ర- పీలేరు:ఎలక్ట్రిషన్ డే పురస్కరించుకొని పీలేరు బహుజన బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్, ఎలక్ట్రీషియన్ ఆధ్వ ర్యంలో ఎలక్ట్రిషన్ డే ని ఘనంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా స్థానిక మార్కెట్ యార్డ్ నందు మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహ ప్రతిమకు పూలమాలు వేసి నివాళులర్పించి పీలేరు పట్టణ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు బహుజన బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బలరాం మాట్లాడుతూ 1880 జనవరి 27వ తేదీన థామస్ ఆల్వా ఎడిషన్ బల్బును కనుగొన్నాడని ఆ దినాన్ని ఎలక్ట్రిషన్ డే గా ప్రత్యేక జరుపుకుంటున్నామని,ప్రతి ఒక్కరు తప్పనిసరిగా కార్మిక గుర్తింపు కార్డులు తీసుకోవాలన్నారు కార్మికులకు ఏదైనా ప్రమాదం జరిగితే తమ కుటుంబాలు రోడ్డు వాళ్ళు కాకుండా ఈ గుర్తింపు కార్డు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం నుండి కుటుంబాన్ని ఆదుకునే వీలుగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో బహుజన బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బలరాం, నాయకులు ప్రభాకర, రసూల్ భాషా, రాజేంద్ర, సయ్యద్ అలీ బేగ్,%వీ=ూా% గండికోట వెంకటేష్, లక్ష్మయ్య రవికుమార్ సైడ్ బాషా రామయ్య అహ్మద్ భాషా తదితరులు పాల్గొన్నారు.

తొలగించిన ఏపిఎండిసి సబ్ స్టాఫ్‌ను విధుల్లోకి తీసుకోవాలి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలోని మంగంపేట ఏపీఎండిసి పబ్లిక్ స్కూల్ నందు పని చేస్తున్న నాన్ టీచింగ్ స్టాఫ్‌ని 10 మందిని ఎటువంటి నోటీసు ఇవ్వ కుండా అక్రమంగా తొలగించారని వారిని విదుల్లోకి తీసుకోవాలని సిఐటియు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. రిలేనిరాహార దీక్షల్లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టర్ కి, మేనేజ్మెంట్‌కి నోటీసులు ఇచ్చి మంగంపేటలో రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నామన్నారు. 500 మంది విద్యార్థులు ఉన్నప్పుడు 24 మంది నాన్ టీచింగ్ సబ్ స్టాఫ్ సిబ్బందిని పాఠశాల ప్రారం భించిన సమయంలో నియమించారన్నారు. గత కాంట్రాక్టర్ 1200 మంది విద్యార్థుల సంఖ్య పెరిగిందన్నారు. మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారన్నారు. తొలగించిన వారందరూ ఏపిఎండిసి అభి వృద్ధి కోసం ఇల్లు, భూములు ఇచ్చిన వారే అన్నారు.అలాంటి వారిని తొలగించి రోడ్లు పాలు చేయడం దారుణం అన్నారు. సిబ్బంది పనిచేసే సమయంలో పిఎఫ్ కట్టకుండా ఎగ్గొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి తొలగించిన విధుల్లోకి తీసుకొని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రిలే నిరాహారదీక్షలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

పంచాయతీ కార్యదర్శులకు పని భారాన్ని తగ్గించాలి

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లె : పంచాయతీ కార్యదర్శులకు తమ విధులకు మించిన పని భారాన్ని ఎక్కువగా పెడుతున్నారని కార్యదర్శులకు పనిభారాన్ని తగ్గించాలని పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎంపిడివో రెడ్డెయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సర్వేలు ఏక కాలంలో 100 శాతం చెయాలని కార్యదర్శులపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నారని ఒకే సారి మిస్సింగ్ జిటిజన్ సర్వే, నాన్ రెసిడెన్సియల్ సర్వే, ఎన్పిసిఐ సర్వే, హౌసోల్డ్ జియోటాకింగ్ సర్వే, పిఎసిఎ సర్వే అప్పగించారని దీంతో సిబ్బంది కొరత ఉన్న మాపై అధిక భారాన్ని మోపుతున్నారని ఆయన అన్నారు. అంతేకాకుండా రెగ్యులర్‌గా, ఇంటిపన్ను వసూలు, గ్రామాలల్లో తాగునీరు సమస్యలు, పారిశుద్యం, పిఆర్, ఏపిపిల నిర్వహణ, స్వామిత్వా సర్వే, జిపిడిపి, స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర, వంటి ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు అధనంగా 11 బిఎల్ ఓలు, డ్యూటీలు, కేటాయించడం, ఇతర శాఖల పనులు అప్పగించి అధిక భారాన్ని మోపుతున్నారని, దీంతో పంచాయతీ కార్యదర్శులు చాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కావున ప్రభుత్వం తమ పని భారాన్ని తగ్గించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, జయశ్రీ, గణేష్, రాజేష్, వేణుగోపాల్, సిరిబాబు,ఇ మాంభాష, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల యూనియన్ ఏర్పాటు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : మండలంలోని 16 గ్రామ పంచాయితీలలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు సోమవారం స్థానిక ఎంపిడివో సభా భవనంలో ఏర్పాటు నూతన యూనియన్ ఏర్పాటు చేశారు. మండల విస్తరణ అధికారి ఉషారాణి అధ్యక్షతన మండల యూనియన్ సభ్యులను ఎన్నుకున్నారు. మండల గౌరవాధ్యక్షులుగా అనంతపురం గ్రామ కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, కార్యదర్శిగా మద్దిరేవుల కార్యదర్శి రజనీష్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కోనంపేట డిజటల్ అసిస్టెంట్ అరవింద్, మల్లికార్జునరెడ్డి, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

బస్సు సర్వీసు సకాలంలో నడపాలని మంత్రికి దిన్నెపాడు ప్రజలు వినతి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : రాయచోటి నుంచి లక్కిరెడ్డిపల్లె వయా దిన్నెపాడు కడపకు వెళ్లే బస్సు సర్వీసును సకాలంలో నడపాలని దిన్నెపాడు ప్రజలు సోమవారం రాయచోటి మంత్రి కార్యాలయంలో రోడ్డు రవాణా క్రీడాశాఖ మంత్రి మండిపల్లె రామ ప్రసాద్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. రాయచోటి నుంచి లక్కిరెడ్డిపల్లె, వయా దిన్నెపాడు, నీలకంఠరావుపేట, మీదుగా కడపకు వెళ్లే ఆర్టిసి బస్సు ఉదయం 6 గంటలకు రాయచోటి నుండి బయలు దేరి మధ్యాహ్నం ఒంటిగంటకు కడపకు ఉదయం 8 గంటలకు చేరుకోవాలని ఎందుకంటే చాలా మంది విద్యార్థులు ఇంజనీరింగ్, ఇంటర్, డిగ్రీ కాలేజీ విద్యార్థులకు, అలాగే చాలా మంది రైతులు పండించిన పంటలు కూరగాయలు, ఇతరత్రా వస్తువులను ఉదయం పూట వెళితే వాటిని సకాలంలో విక్రయించుకోవచ్చుని మంత్రికి విన్నవించుకున్నారు. వీలైనంత వరకు ఈ బస్సు సర్వీసును యధావిధిగా నడపాలని వారు మంత్రిని కోరారు. రోజుకు 5 లేదా 6 సార్లు తిప్పాలని వారు మంత్రిని కోరినట్లు టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి శంకరావు జయరాం తెలిపారు. స్పందించిన మంత్రి మండిపల్లె రామ ప్రసాద్ రెడ్డి వీలైనంత వరకు బస్సు సర్వీసు పరిష్కారం కోసం కృషి చేస్తామని హామి ఇచ్చారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫక్కీరయ్య, ధర్మరాజు పల్లి ప్రజలు పాల్గొన్నారు.

కుష్టి వ్యాధి లేని సమాజాన్ని సాధిద్దాం డాక్టర్ కావ్యగంధ

విశాలాంధ్ర- కలికిరి: మండ లంలో 20 నుండి ఫిబ్రవరి -25 వరకు రెండు వారాల పాటు ఇంటింటి కుష్ఠు వ్యాధి గ్రస్తులను గుర్తించే సర్వే కార్య క్రమం నిర్వహిస్తున్నామని మెడిక్కుర్తి వైద్య అధికారి డాక్టర్ కావ్య గంధ అన్నారు. మండలం లోని జ్యోతిరావు పూలే బాలికల గురుకుల విద్యార్థులకు, చేరుముందరపల్లిలో నిర్వహిస్తున్న 104 సేవలలో భాగంగా ప్రజలకు డి. ఎమ్. హెచ్. ఓ. ఆదేశాల మేరకు డాక్టర్ కావ్య గంధ ఆధ్వర్యంలో హెల్త్ ఏడ్యూకేటర్ మహమ్మద్ రఫీ కుష్ఠు వ్యాధి సర్వే, లక్షణాలు, వ్యాధి కారక క్రిమి పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సోమశేఖర్, ఎమ్. ఎల్. హెచ్. పి లు నాగవేణి, సైరా భాను, ఏ. ఎన్. ఎమ్ లు రమాదేవి, నఫీశా, ఆశాకార్యకర్తలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

పశువుల కృత్రిమ గర్భధారణను ప్రోత్సహించండి

జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శారదమ్మ

విశాలాంధ్ర - ఖాజీపేట : పశువుల కృత్రిమ గర్భధారణను ప్రోత్సహించాల్సిందిగా జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శారదమ్మ పేర్కొన్నారు. సోమవారం మండలం పరిధిలోని బి.కొత్తపల్లి గ్రామము నందు ఆంధ్రప్రదేశ్ పశు సంవర్ధకశాఖ ఆంధ్రప్రదేశ్ పశు గణాభివృద్ధి సంస్థ కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన 55 లేగ దూడలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పశుసంవర్ధ శాఖ అధికారిణి శారదమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా దూడలను పరిశీలించిన పశువైద్యాధికారిణి ఆరోగ్యవంతంగా ఉన్న లేగ దూడలను గుర్తించి వాటి యాజమానులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందించి అభినందించి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగిరెడ్డి సుబ్బమ్మ, జిల్లా గొర్రెల అభివృద్ధి విభాగం సహాయ సంచాలకులు రమణారెడ్డి, ఎర్రగుంట్ల సంయుక్త సంచాలకులు మునెయ్య, ఖాజీపేట సహాయ సంచాలకులు మురలి ఏటారు పశు వైద్యాధికారి డా.లక్ష్మయ్యా, పశువైద్యాధికారి డా. రామచంద్ర రైతులు, తదితరులు పాల్గొన్నారు.

తాసిల్దార్ ను కలిసిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర-సంబేపల్లె:సంబేపల్లె తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన సుబ్రహ్మణ్యం రెడ్డిని టిడిపి నాయకులు సోమవారం కలిశారు. ప్రజల రెవిన్యూ సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా తాసిల్దారును కోరారు. తమ దృష్టికి వచ్చిన రెవిన్యూ సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం పుష్ప గుచ్ఛం ఇచ్చి శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆంజనేయ రెడ్డి, శేఖర్ రెడ్డి, యువగలం సిద్దారెడ్డి, వేణుగోపాల్ నాయుడు, సాంబ శివారెడ్డి, అఖండ జయరామ నాయక్, సంతోష్, నాగార్జున నాయుడు, రెడ్డయ్య యాదవ్, కిరణ్ కుమార్ రెడ్డి, రాహుల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

గంగురాజుపోడుకు శాశ్వత రహదారిని పరిష్కరిస్తాం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలంలోని గంగురాజుపోడు గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్న గుంజనపై శాశ్వత రహదారిని ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని కడప కుడా డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి తనయులు ముక్కా సాయి వికాస్ రెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం కూటమి నాయకులతో కలసి క్షేత్రస్థాయిలో గుంజన వద్దకు వెళ్లి పరిశీలించారు. గుంజనపై లో లెవెల్ బ్రిడ్జి లేదా హైలెవల్ బ్రిడ్జి ఏర్పాటు కోసం మా నాన్న ద్వారా, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకుపోయి పరిష్కరించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సంబందిత ఇంజనీర్లతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తిన వేణుగోపాల్ రెడ్డి, తల్లెం రమణారెడ్డి, పోగూరు శివయ్య, కంచిరాజు రామరాజు, గడికోట సుబ్బరాయుడు, వేమన సుబ్రమణ్యంనాయుడు, స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కుబడి కార్యక్రమంలో ఎంపీ, ఎమ్మెల్సీలు

విశాలాంధ్ర -మైలవరం : మండలంలో వున్నా గురప్ప స్వామి ఆలయంలో సోమవారం జరిగిన చిన్నకొమెర్ల సర్పంచ్ నారపు రెడ్డి జగదీశ్వర్ రెడ్డి మొక్కుబడి కార్యక్రమంలో కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీలు రామసుబ్బారెడ్డి మరియు రమేష్ యాదవ్ లు పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి సర్పంచ్ ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు పొన్నపురెడ్డి గిరిధర్ రెడ్డి, నారపు రెడ్డి మోహన్ రెడ్డి మరియు మండలంలోని వైకాపా నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్ వర్కర్ల సమస్యల పరిష్కారానికి చర్యలు:మంత్రి

విశాలాంధ్ర-రాయచోటి: జిల్లాలో పనిచేస్తున్న ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్ల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. నేషనల్ ఎలక్ట్రీషియన్స్ డే సందర్భంగా సోమవారం రాయచోటి పట్టణంలోని పిడిఆర్ కళ్యాణమండపంలో రాయచోటి పట్టణంలోని ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్లు ఏర్పాటు చేసిన సమావేశానికి మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలో చాలామంది ఎలక్ట్రిషన్ పనిచేస్తూ జీవిస్తున్నారని వారందరికీ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఎలక్ట్రిషన్ వర్కర్ల కోరిక మేరకు అర్హులందరికీ ఇంటి స్థలాలు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్: ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాయచోటి పట్టణంలోని తమ క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అన్నమయ్య జిల్లాలో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని నేడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు.

ఐ.ఏ.ఎల్. రాష్ట్ర కమిటీకి ఎన్నికైన రాయచోటి న్యాయవాదులు

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : భారత న్యాయవాదుల సంఘం అన్నమయ్య-కడప ఉమ్మడి జిల్లాల కమిటీ నుండి ముగ్గురు న్యాయవాదులు టి.ఈశ్వర్ ఆర్. ఆనంద్ కుమార్ పి రెడ్డయ్య లు రాష్ట్ర కమిటీకి ఎన్నికైనట్లు ఐఏఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షుడు సి. సుబ్రహ్మణ్యం విలేకరులకు తెలిపారు. కడప ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఐఏఎల్‌కు ఉత్తమ సేవలను అందించినందుకు ఐఏఎల్ రాష్ట్ర కమిటీ గుర్తించి జాతీయ ప్రధాన కార్యదర్శి చలసాని అజయ్ కుమార్ ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో ఈనెల 25న విజయవాడలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో న్యాయవాది టి.ఈశ్వర్ తో పాటు రాయచోటి ఆనంద్ కుమార్ పి రెడ్డయ్య లను రాష్ట్ర కమిటీ కార్యవర్గంలోనికి ఏకగ్రీవంగా తీసుకున్నామని ఐ.ఏ.ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి సుబ్రమణ్యం విలేకరులకు తెలియజేశారు. రాష్ట్ర కమిటీ కార్యవర్గానికి ఎన్నికైన టి.ఈశ్వర్, ఆర్.ఆనంద్ కుమార్, పి రెడ్డయ్య విలేకరులతో మాట్లాడుతూ ఐఏఎల్ జాతీయ ప్రధాన కార్యదర్శి చలసాని అజయ్ కుమార్, ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్ తమపై నమ్మకం ఉంచి రాష్ట్ర కమిటీ కార్యవర్గంలోనికి తీసుకున్నందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు.

బి.మఠం డిప్యూటీ తాహశీల్దార్‌కు విశిష్ట సేవ పురస్కారం ప్రశంసాపత్రం

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల రెవిన్యూ కార్యాలయంలో డిప్యూటీ తాహశీల్దారుగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలో అధికారులకు అందుబాటులో ఉంటూ డిప్యూటీ తహశీల్దార్ జాన్సన్ ఆయన సేవలను గుర్తించి 76వ భారత గణతంత్ర దినోత్సవం వేడుకలు సందర్భంగా జిల్లా పెరేడ్ గ్రౌండ్స్ మైదానంలో జరిగిన గణతంత్ర దినోత్సవం వేడుకలు సందర్భంగా జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి, జిల్లా జాయింట్ కలెక్టర్, అదితి సింగ్ జిల్లా ఎస్పీ, ఈసీ అశోక్ కుమార్ చేతులమీదుగా, ప్రశంసాపత్రం అందుకున్నారు.

పెండింగ్ ప్రాజెక్టులు వెంటనే పూర్తి చేయాలి

-రాయలసీమ ప్రాజెక్టులపై దృష్టి పెట్టాలి
- గండికోట పరిశీలించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

విశాలాంధ్ర- కొండాపురం: రాయలసీమలో నీటిపారుదలకు ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టి పెట్టి పెండింగ్ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ, ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. సోమవారం పెద్దల ఈశ్వర్ రెడ్డి గండికోట జలాశయంను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్రాంతి 5 జిల్లాలలో మాత్రమే ఘనంగా చేసుకున్నారని రాయలసీమలో మాత్రం వర్షాలు పడక పంటలు చేతికి రాక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని పండగ వాతావరణం కనబడలేదని ఆయన ఆవేదం వ్యక్తం చేశారు. ప్రతి సోమవారం పోలవరం అని ముఖ్యమంత్రి చంద్రబాబు అదే పదేపదే చెబుతున్నారు తప్ప రాయలసీమ ప్రాజెక్టులు పూర్తి చేసే దాంట్లో దృష్టి సారించలేదన్నారు. రాయలసీమ ప్రాజెక్టులు పూర్తి కావాలంటే రాబోయే బడ్జెట్లో 20వేల కోట్ల రూపాయలు కేటాయించాలని కోరారు. గాలేరి నగరి సృజల స్రవంతిలో భాగమైన గండికోట వావికొండ సర్వరాయ సాగర్ ప్రాజెక్టులు పూర్తి అయినప్పటికీ పంటకాలవలు లేక కళ్ళముందే నీళ్లు ఉన్నా పైరుకు మళ్లించలేని దుస్థితి రైతులకు ఏర్పడిందన్నారు. ఎన్నికలలో గెలిచే వరకు ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు ప్రాజెక్టులు నీళ్ల గురించి మాట్లాడుతారు తప్ప గెలిచిన తర్వాత వ్యాపారాలు కమిషన్ల కోసం ప్రాకులాడుతారన్నారు. రాయలసీమ ప్రాంతంలో విశాలమైన, సారవంతమైన నేలలు ఉన్నప్పటికీ నీళ్లు లేకపోవడంతో పంటలు పండించుకోలేక పెట్టిన పంటలు సరిగ్గా పండగ చేసిన అప్పులు తీరక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని ఆత్మహత్యలు చేసుకుంటున్నా... రైతుల బాధలు ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. రాయలసీమలో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులను వెంటనే పూర్తిచేసి ప్రతి ఎకరాకు ప్రతి గ్రామానికి సాగునీరు తాగునీరు అందించాలని వారు కోరారు. రాయలసీమ నీటిపారుదల ప్రాజెక్టులపై ఫిబ్రవరిలో పెద్ద సదస్సు నిర్వహిస్తున్నామని రైతులు రైతు సంఘాలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎమ్‌వి సుబ్బారెడ్డి, కొండాపురం సిపిఐ మండల కార్యదర్శి మనోహర్ బాబు, జేఈ సుదర్శన్, రాంప్రసాద్ పాల్గొన్నారు.

వైసీపీ హయాంలో రాష్ట్రం తిరోగమనం

- ఏడు మాసాల్లో రూ.5లక్షల కోట్ల పెట్టుబడులు
- దావోస్ పర్యటన ఫలప్రదం: ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ దావోస్ పర్యటన ఫలపదమైన నేపథ్యంలో రాష్ట్రం పారిశ్రామిక అభివృద్ధి పథంలో ముందుకు సాగనుందని కమలాపురం శాసనసభ్యులు పుత్తా చైతన్యరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పారిశ్రామిక వేత్తలు పరిశ్రమలను ఏర్పాటు చేయకుండా వెనుదిరిగిన నేపథ్యంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక పరిశ్రమల స్థాపనకు ఉత్సాహం చూపడం హర్షణీయమన్నారు. మంత్రి నారా లోకేష్ ప్రతి ఒక్కరినీ వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే చైతన్య గుర్తుచేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో కమీషన్ల కోసం కక్కుర్తి పడి నిరుద్యోగ యువతకు ఉపాధిఅవకాశాలు లేకుండా చేశారని ఎమ్మెల్యే దుయ్యపట్టారు. ప్రస్తుతం అలాంటి వాతావరణం లేదని రాష్ట్రాన్ని పారిశ్రామిక రంగంలో అగ్రగామిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని చైతన్య గుర్తుచేశారు. ప్రజలు ప్రభుత్వానికి బాసటగా నిలిచి అభివృద్ధిలో తమవంతు సహకారం అందించాలని ఎమ్మెల్యే వినతి చేశారు. వైసీపీ హయాంలో రాష్ట్రం తిరోగమన దిశలో పయనించిందని ఈ కారణంచేత నిరుద్యోగ సమస్య జఠిలంగా తయారైందని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు చంద్రబాబు, లోకేష్ దావోస్‌కు వెళ్లి వచ్చారని చైతన్య వివరించారు. ఫలితంగానే ఈ ఏడు మాసాల కూటమి పాలనలో రూ.5లక్షల కోట్ల మేర పెట్టుబడులు సాధ్యమయ్యాయని ఎమ్మెల్యే చైతన్య గుర్తుచేశారు. ఈ సమావేశంలో పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

విజేతలను అభినందించిన ఎమ్మెల్యే చైతన్య: జమ్ముకాశ్మీర్

గుల్మార్గ్‌లో జరిగిన నాలుగవ జాతీయ కర్లింగ్ ఛాంపియన్ పోటీల విజేతలను సోమవారం కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి అభినందించారు. కమలాపురంలోని డా.బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలకు చెందిన 10వతరగతి విద్యార్థిని బి.దీక్షిత బాలికల విభాగం మిక్స్డు డబుల్స్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరచి గోల్డ్ మెడల్ 9వతరగతి విద్యార్థిని హారిక సిల్వర్ మెడల్స్ సాధించారు. దీక్షిత, హారికలకు దుశ్శాలువలు కప్పి ఆయన అభినందించారు. జాతీయ స్థాయిలో కూడా రాణించి రాష్ట్రానికి పేరుతేవాలని ఎమ్మెల్యే సూచించారు. గోల్డ్‌మెడల్ విజేత దీక్షితకు రూ.10 వేలు, సిల్వర్ మెడల్ విజేత హారికకు రూ.5వేల చొప్పున నగదు బహుమతిని ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వ్యాయామ ఉపాధ్యాయురాలు చంద్రకళావతిని, పాఠశాల అధ్యాపక బృందాన్ని అభినందించారు.

ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాకుళం జిల్లాలో ఫిబ్రవరి 6,7,8,9 తారీఖులలో జరిగే ఏఐవైఎఫ్ 22 వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు డి రాజశేఖర్ పిలుపునిచ్చారు. సోమవారం పుల్లంపేట మండల కేంద్రం లోని ఎస్విబిడి జూనియర్ కళాశాలలో ఏఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి పెంచలయ్య అధ్వర్యంలో గోడ పత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిన కోసం ఏఐవైఎఫ్ అనేక పోరాటాలు చేసి సాధించిందన్నారు. నిరుద్యోగులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఖాళీలను తక్షణం భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి ప్రవీణ్, ఏఐవైఎఫ్ నాయకులు నరసయ్య, బాబు, మురళి, శివ, చంద్ర, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.